వాయిస్ టుడే
జనహితం - మనహితం
హైదరాబాద్
శనివారం 19 సెప్టెంబరు 2026




# మున్నూరు కాపు కుటుంబ సభ్యత్వానికి వెబ్‌సైట్ ఆవిష్కరణ

## మున్నూరు కాపు కార్పొరేషన్‌కు రూ.1,000 కోట్లు కేటాయించాలి: కొండ దేవయ్య పటేల్

మంచిర్యాల, సెప్టెంబర్ 18 (వాయిస్ టుడే): తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంఘం కుటుంబ సభ్యత్వ నమోదు కోసం రూపొందించిన వెబ్‌సైట్‌ను మంచిర్యాల జిల్లా నస్పూర్ ప్రెస్ క్లబ్ హాలులో శుక్రవారం ఆవిష్కరించారు. ఖమ్మం జిల్లా మున్నూరు కాపు పటేల్స్ సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బోరిగాం రాజారాం పటేల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎక్కడ ఉన్న మున్నూరు కాపులైనా సంఘం వెబ్‌సైట్ ద్వారా సభ్యత్వం తీసుకోవాలని కోరారు. సభ్యత్వ నమోదు ద్వారా మున్నూరు కాపుల జనాభాను కచ్చితంగా తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.




తెలంగాణలో మున్నూరు కాపుల జనాభా గతంలో మొదటి స్థానంలో ఉండగా ప్రస్తుతం ఐదో స్థానానికి పడిపోయిందని ఆయన పేర్కొన్నారు. జనాభా వివరాలు సక్రమంగా నమోదు కాకపోవడం వల్ల రాజకీయంగా వెనుకబడటంతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లోనూ నష్టం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తమకు న్యాయం జరుగుతుందని ఆశించామని, అయితే గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తోందని విమర్శించారు. మున్నూరు కాపు కార్పొరేషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసి ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు తగిన నిధులు కేటాయించలేదని కొండ దేవయ్య పటేల్ అన్నారు. మున్నూరు కాపు కార్పొరేషన్‌కు రూ.1,000 కోట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అలాగే మంచిర్యాల జిల్లా కేంద్రంలో రెండు ఎకరాల స్థలం కేటాయించి, బాలబాలికల విద్యార్థి వసతి గృహం (హాస్టల్) భవన నిర్మాణానికి రూ.2 కోట్లు నిధులు మంజూరు చేయాలని కోరారు. మున్నూరు కాపులలో మరో ఎనిమిది కులాలను చేర్చేందుకు కొంతమంది ప్రయత్నించగా, తమ సంఘం దానిని అడ్డుకుందని ఆయన తెలిపారు. వెబ్‌సైట్ ద్వారా సభ్యత్వం తీసుకున్న వారి వివరాలను పరిశీలిస్తామని, అభ్యంతరాలు ఉన్న సందర్భంలో గ్రామ, మండల కమిటీల ద్వారా విచారణ జరిపి అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ప్రతి మున్నూరు కాపు కుటుంబం సభ్యత్వం తీసుకోవాలని, సభ్యత్వ నమోదు ద్వారా సమాజ జనాభా, కుటుంబాల వివరాలను సమగ్రంగా తెలుసుకునే అవకాశం ఉంటుందని ఆయన కోరారు. అనంతరం సంఘం కుటుంబ సభ్యత్వ నమోదు వెబ్‌సైట్‌ను నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమానికి మంచిర్యాల మున్నూరు కాపు పటేల్ సంఘం పట్టణ అధ్యక్షులు పానుగంటి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. రాష్ట్ర, జిల్లా సంఘం నాయకులు ఆకుల సత్తయ్య పటేల్, నల్ల శంకర్ పటేల్, గొంగళ్ల శంకర్ పటేల్, పల్లె భూమేష్ పటేల్, చల్లా నరేష్ పటేల్, శ్రీపతి శ్రీనివాస్ పటేల్, శ్రీపతి సురేష్ పటేల్, నరెడ్ల శ్రీనివాస్ పటేల్, ఆర్. శ్రీనివాస్ పటేల్, గుర్రం సతీష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు. యూత్ విభాగం నుంచి కాశ రాజు పటేల్, స్టేట్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్, జిల్లా యూత్ కమిటీ సభ్యులు ఆకుల మహేందర్, ఎడ్ల అజయ్, పానుగంటి సంపత్, అగ్గు మనోహర్, కర్రె ప్రవీణ్ కుమార్, ముదం నందు, అక్షయ్, కే. దేవరాజు పటేల్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా చీమా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

**ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని**

**దేవాలయాల్లో ప్రత్యేక పూజలు**

**ఉద్యమకారుల రాష్ట్ర కార్యదర్శి బ్రహ్మానందరెడ్డి,పలువురు ఉద్యమ నాయకులు**

హైదరాబాద్ /నాగార్జునసాగర్,సెప్టెంబర్ 18 (వాయిస్ టుడే) : తెలంగాణ సాధన కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన త్యాగధనుల స్ఫూర్తిని మరువలేమని, రాష్ట్ర ఉద్యమకారుల కార్యదర్శి కర్ణ బ్రహ్మానందరెడ్డి,శుక్రవారం పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల అధ్యక్షులు చీమా శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలను పురస్కరిం చుకుని,కర్ణ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన నాగార్జున సాగర్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా దేవాల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,చీమా శ్రీనివాస రావు, సంపూర్ణాయురారోగ్యాలతో వర్ధిల్లాలని దేవుని ప్రార్థించారు. అనంతరం ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన పుట్టినరోజు వేడుకలలో కేక్ కట్ చేసి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ కేవలం పదవులు, అధికారాల కోసం కాకుండా రాష్ట్ర ప్రజల ఆకాంక్షల నెరవేర్పు కోసం ఆయన కృషి చేశారని అన్నారు,నేడు రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రతి ఒక్క ఉద్యమకారుడి పాత్ర ఎంతో కీలకమని ఉద్యమకారుల ఆశయాల కోసం ఆయన ప్రత్యేక కృషి చేస్తున్నారని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిరికొండ మధు, జిల్లా ప్రధాన కార్యదర్శి చెంగలి జంగయ్య,జర్నలిస్టుల ఫోరం జిల్లా కో కన్వీనర్ దాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు ప్రకాష్ ముదిరాజ్, కార్యదర్శి కట్టబోయిన చంద్రయ్య నందికొండ ప్రధాన కార్యదర్శి బూసరాజుల కృష్ణయ్య,కార్యదర్శి ఊరే శ్రీనివాస్,జర్నలిస్టు ఫోరం నాగార్జున సాగర్ నియోజకవర్గ కన్వీనర్ కోడ అప్పారావు.తదితరులు పాల్గొన్నారు.





# గతం కంటే ఘనంగా గణేశ్ నిమజ్జన ఉత్సవాలు

## కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచనల మేరకు ఏర్పాట్లు

## కాషాయ జెండాలతో కరీంనగర్‌ను కాషాయమయం చేసేందుకు బీజేపీ శ్రేణుల సన్నాహాలు

కరీంనగర్, సెప్టెంబర్ 18 (వాయిస్ టుడే):కరీంనగర్ నగరంలో ఈసారి గణేశ్ నిమజ్జన ఉత్సవాలను గతం కంటే ఘనంగా నిర్వహించేందుకు నగర పాలక సంస్థ ఏర్పాట్లు ముమ్మరం చేసింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సూచనల మేరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రశాంతమైన ఆధ్యాత్మిక వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, స్థానిక కార్పొరేటర్లతో కలిసి నగరంలోని సీతారాంపూర్, ఆరెపల్లి, మెహర్‌నగర్, వావిలాలపల్లి, ప్రశాంత్‌నగర్, ఆదర్శనగర్, డాక్టర్స్ స్ట్రీట్, అశోక్‌నగర్, చైతన్యపురి, మార్వాడీ మందిర్, కోతిరాంపూర్ ప్రాంతాల్లో పర్యటించారు. ఆయా కాలనీల్లో ప్రతిష్ఠించిన గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేశ్ నిమజ్జన ఉత్సవాల ఏర్పాట్లపై మేయర్, డిప్యూటీ మేయర్‌తో కేంద్ర మంత్రి చర్చించారు. కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగించిన నేపథ్యంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా గతం కంటే ఘనంగా నిమజ్జన ఉత్సవాలు నిర్వహించాలని సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ఉత్సాహభరితమైన ఆధ్యాత్మిక వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

### రూ.1.50 కోట్లతో ఏర్పాట్లు

కేంద్ర మంత్రి సూచనల మేరకు ఈసారి నిమజ్జన ఉత్సవాల నిర్వహణకు నగర పాలక సంస్థ భారీగా నిధులు కేటాయించింది. గతేడాది ఉత్సవాల నిర్వహణకు రూ.70 లక్షలు కేటాయించగా, ఈసారి ఏకంగా రూ.1.50 కోట్లు కేటాయించినట్లు అధికారులు తెలిపారు. నగరాన్ని పూలతో, వివిధ అలంకరణలతో అందంగా ముస్తాబు చేయడంతో పాటు ప్రధాన కూడళ్లలో ప్రత్యేక లైటింగ్ ఏర్పాటు చేయనున్నారు. నిమజ్జన ఉత్సవాల్లో పాల్గొనే భక్తులకు మంచినీరు, ప్రసాదాలు అందుబాటులో ఉంచేందుకు చర్యలు చేపడుతున్నారు.

### రోడ్ల మరమ్మతులకు ప్రత్యేక చర్యలు

నిమజ్జనానికి తరలివెళ్లే గణనాథుల వాహనాలకు రహదారులపై ఉన్న గుంతల కారణంగా ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తమయ్యారు. అవసరమైన ప్రాంతాల్లో యుద్ధప్రాతిపదికన ప్యాచ్‌వర్క్ పనులు చేపట్టి రహదారులను సౌకర్యవంతంగా మార్చే పనులు ప్రారంభించారు.

### తొలిసారి కార్పొరేషన్ కార్యాలయంలో గణనాథుడి ప్రతిష్ఠ

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఇప్పటివరకు గణనాథుడిని ప్రతిష్ఠించిన దాఖలాలు లేవు. బీజేపీ నూతన పాలకవర్గం కొలువుదీరిన అనంతరం తొలిసారిగా కార్పొరేషన్ కార్యాలయంలో గణనాథుడిని ప్రతిష్ఠించి పూజలు నిర్వహించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచనల మేరకు గతం కంటే ఘనంగా గణేశ్ నిమజ్జన ఉత్సవాలను నిర్వహించేందుకు సిద్ధమయ్యామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాల్లో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నామని, అవసరమైన ఖర్చుకు వెనుకాడకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

# ఘనంగా హైకోర్టు న్యాయవాది శివకుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు



శివ్వంపేట సెప్టెంబర్ 18 వాయిస్ టుడే : ప్రముఖ హైకోర్టు న్యాయవాది, శ్రీ గురుపీఠం ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు ఆయన అనుచరులు, అభిమానుల ఆనందోత్సవాల మధ్య శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శివకుమార్ గౌడ్ ఉదయమే కట్టమైసమ్మ దేవాలయానికి వెళ్లి అమ్మవారికి వస్త్రాలు సమర్పించి, కుటుంబ సభ్యులతో కలిసి ఓడి బియ్యం పోసి, అర్చన తదితర పూజలు నిర్వహించారు. అలాగే నగరంలోని లోయర్ ట్యాంక్ బండ్ లో ఉన్న గోశాలను సందర్శించి, గోవులకు పశుగ్రాసాన్ని అందించారు. అనంతరం శ్రీ విఘ్నేశ్వర, మహాలక్ష్మి అష్టోత్తర సహిత పూజలు నిర్వహించి గోమాత ప్రదక్షిణతో గోమాతల ఆశీస్సులు పొందారు. తదుపరి విఘ్నేశ్వరుని పూజ నిర్వహించి, సాయినాథ సహిత, శ్రీ వేంకటేశ్వర స్వామి శోడోపచారా పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా శివ కుమార్ గౌడ్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం తన ఊపిరి ఉన్నంతవరకు సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతూనే ఉంటానన్నారు. నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు వామన శర్మ, గురుపీఠం ట్రస్ట్ సభ్యులు జిన్నారం పెద్దగోని శ్రీనివాస్ గౌడ్, నోముల హనుమంత్ మారెళ్ళ మోహన్ రావు, రాజం భిక్షపతి యాదవ్, జిన్నారం శ్రీనివాస్ గౌడ్ లతో పాటు ఆయన అనుచరులు ఉన్నారు.

# సమాజంలో ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి

## హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్



కృష్ణా జిల్లా/గన్నవరం(వాయిస్ టుడే): జీవితంలో కనీసం ఒక్కసారైనా సామాజిక బాధ్యతతో రక్తదానం చేయాలని హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ పిలుపునిచ్చారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడవచ్చని, ఇది మానవత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. కృష్ణా జిల్లా గన్నవరం మండలం అల్లాపురం గ్రామానికి చెందిన డి. నాగేశ్వరరావు చిన్న అవుటపల్లి పిన్నమనేని సిద్ధార్థ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. అత్యవసరంగా రక్తం అవసరం కావడంతో సంకాబత్తుల వెంకట్ శుక్రవారం 30వ సారి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ, 2000 సంవత్సరము లో డిగ్రీ చదువుతున్న సమయంలో మొదటిసారి రక్తదానం చేసి, అప్పటి గవర్నర్ రంగరాజన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నట్లు గుర్తుచేశారు. ఇప్పటివరకు 30 సార్లు రక్తదానం చేసి 30 కుటుంబాలలో ఆనందాన్ని చూశానని తెలిపారు.






# ఆసిఫాబాద్ జిల్లాలో మున్నూరు కాపు పటేల్స్ వెబ్‌సైట్ ఆవిష్కరణ

## కుటుంబ సభ్యత్వ నమోదు ద్వారా మున్నూరు కాపులను ఏకతాటిపైకి తీసుకొస్తాం

## తెలంగాణ మున్నూరు కాపు సంఘం పటేల్స్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండా దేవయ్య పటేల్

ఆసిఫాబాద్, సెప్టెంబర్ 18 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రంలోని మున్నూరు కాపులను ఏకతాటిపైకి తీసుకువచ్చి ఐక్యతను మరింత బలోపేతం చేసేందుకు కుటుంబ సభ్యత్వ నమోదు కోసం ప్రత్యేక వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలంగాణ మున్నూరు కాపు సంఘం పటేల్స్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ తెలిపారు. శుక్రవారం కాగజ్‌నగర్ పట్టణంలోని పటేల్ గార్డెన్‌లో, అలాగే ఆసిఫాబాద్ పట్టణంలోని మున్నూరు కాపు సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు గజ్జల లక్ష్మణ్‌తో కలిసి వెబ్‌సైట్ బ్రోచర్‌ను డాక్టర్ కొండా దేవయ్య పటేల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని మున్నూరు కాపు కుటుంబాల వివరాలను నమోదు చేయడం ద్వారా సంఘాన్ని మరింత పటిష్టం చేయడంతో పాటు కుటుంబాల మధ్య సమన్వయం, ఐక్యతను పెంపొందించేందుకు వెబ్‌సైట్ ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి కుటుంబం సభ్యత్వం నమోదు చేసుకుని సంఘం కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

### నూతన కార్యవర్గ సభ్యులకు పదవులు

అనంతరం నూతన పదవులు పొందిన ఆసిఫాబాద్ జిల్లా యూత్ అధ్యక్షుడు గాజుల ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి పూదారి సాయి (గోలేటి), జిల్లా యూత్ సలహాదారు జపతి రమేశ్, కాగజ్‌నగర్ మండల అధ్యక్షుడు మేడిపల్లి రవి, వైస్ ప్రెసిడెంట్ పేరుక మహేష్, కాగజ్‌నగర్ మండల యూత్ అధ్యక్షుడు పార్వతి సురేష్, ఉపాధ్యక్షుడు డెక్కపురి గోపాల్, పట్టణ అధ్యక్షుడు చిట్టంపల్లి అనిల్, ప్రధాన కార్యదర్శి పూదారి సాయి, కోశాధికారి పుల్లిశెట్టి వెంకటేష్‌లకు పదవులు అందజేశారు.

కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోరిగం రాజారాం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోమ శేఖర్, రాష్ట్ర నాయకులు కసా రాజు పటేల్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కుందరపు శంకరమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి అనిశెట్టి సదాశివ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇందూరి తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లిశెట్టి మహేష్, జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ వోడ్నాల ప్రసాద్, అడ్వల పెంటన్న పాల్గొన్నారు. అలాగే సిర్పూర్ తాలూకా మహిళా అధ్యక్షురాలు బొలిశెట్టి అరుణ, సిర్పూర్ తాలూకా వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లి తిరుపతి, ఆసిఫాబాద్ పట్టణ అధ్యక్షుడు దేగలా సత్యనారాయణతో పాటు ఆసిఫాబాద్ పట్టణ మున్నూరు కాపు సంఘం పటేల్స్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. మున్నూరు కాపు కులస్తులు దెబ్బటి శ్రీనివాస్, వోడ్నల సురేందర్, ఏళ్లకుల వెంకటేష్, ధరణి రామయ్య, సుంకరి వెంకన్న, నాయకిని లక్ష్మణ్, డెక్కపురి వంశీ, జెట్టి మల్లేష్ (దర్గోపల్లి), బండి వెంకటేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**